**వ్యవసాయం / విత్తన సాంకేతిక పరిజ్ఞానం / సేంద్రీయ వ్యవసాయంలో**
**రెండు సంవత్సరాల డిప్లొమా మరియు**
**అగ్రికల్చరల్ ఇంజనీరింగులో మూడు సంవత్సరాల డిప్లొమా ప్రవేశము కొరకు**

(అన్ని కోర్సులు ఆంగ్ల మాధ్యమములో బోధించబడును)

# మార్గదర్శక సూత్రాలు

# 2020-21

**మార్గదర్శక సూత్రములలో లేని సాధారణ మరియు సాంకేతిక సందేహాలకై అభ్యర్థులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 7205746946 మరియు 7205834435**

**ఈ-మెయిల్: pjtsauadmission@gmail.com**

**ధరఖాస్తు చేసుకొనుటకు ముగింపు తేది: 16-10-2020 (4.00 PM)**

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయము

రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030.

# ఉపోద్ఘాతం

గ్రామాలలో నివసించే విద్యార్థులకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో మొదటగా 1989-90 విద్యా సంవత్సరములో మహబూబ్‌నగర్ జిల్లా, పాలెంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానములో వ్యవసాయ డిప్లొమా కోర్సు ప్రారంభించబడినది. 1996-97 విద్యా సంవత్సరము నుండి కరీంనగర్ జిల్లా జగిత్యాలలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానములో రెండవ వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రారంభించడమైనది. ఈ విధంగా ఇప్పటి వరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయము ఆధ్వర్యంలో క్రింద పేర్కొనబడిన ప్రాంతాలలో రెండు సంవత్సరముల వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం మరియు సేంద్రీయ వ్యవసాయంలో డిప్లొమా కోర్సులు మరియు మూడు సంవత్సరముల అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సు ప్రారంభించబడినవి.

**ఈ విద్యా సంవత్సరము నుండి అన్ని డిప్లొమా కోర్సులు ఇంగ్లీష్ మీడియంలోనే భోదించబడుతాయి.**

**<u>విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్‌లు</u>**

| **క్రమ సంఖ్య** | **పాలిటెక్నిక్** | **ప్రదేశము** | **జిల్లా** | **ప్రారంభించిన సంవత్సరము** | **సీట్ల సంఖ్య** |
|---|---|---|---|---|---|
| **వ్యవసాయ పాలిటెక్నిక్‌లు (ఇంగ్లీష్ మీడియం)** | | | | | |
| 1. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(కో ఎడ్యుకేషన్)** | పాలెం | నాగర్‌కర్నూల్ | 1989-90 | 20 |
| 2. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(కో ఎడ్యుకేషన్)** | పొలాస | జగిత్యాల | 1996-97 | 20 |
| 3. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(కో ఎడ్యుకేషన్)** | కంపాసాగర్ | నల్లగొండ | 2007-08 | 20 |
| 4. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(బాలురకు మాత్రమే)** | బసంతపూర్ | సంగారెడ్డి | 2010-11 | 20 |
| 5. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(కో ఎడ్యుకేషన్)** | మధిర | ఖమ్మం | 2011-12 | 20 |
| 6. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(బాలికలు మాత్రమే)** | జోగిపేట | సంగారెడ్డి | 2011-12 | 20 |
| 7. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(కో ఎడ్యుకేషన్)** | తోర్నాల | సిద్దిపేట | 2015-16 | 40 |
| 8. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(బాలురకు మాత్రమే)** | జమ్మికుంట | కరీంనగర్ | 2015-16 | 20 |
| 9. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ **(బాలురకు మాత్రమే)** | మాల్‌తుమ్మెద | కామారెడ్డి | 2015-16 | 20 |

**ఈ విద్యా సంవత్సరము (2020-21) అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ సిరిసిల్ల సీట్లను అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ తోర్నాలకు కేటాయించబడును.**

| క్రమ సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరము | సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|
| **విత్తన సాంకేతిక పరిజ్ఞాన పాలిటెక్నిక్ (ఇంగ్లీష్ మీడియం)** | | | | | |
| 1. | సీడ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ **(కో ఎడ్యుకేషన్)** | రుద్రూరు | నిజామాబాద్ | 2007-08 | 20 |
| **అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ (ఇంగ్లీష్ మీడియం)** | | | | | |
| 1. | ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ **(కో ఎడ్యుకేషన్)** | రాజేంద్రనగర్ | హైదరాబాద్ | 2012-13 | 20 |

ఈ విశ్వవిద్యాలయముచే గుర్తింపు పొందిన ప్రైవేట్ వ్యవసాయం / విత్తన సాంకేతిక పరిజ్ఞానం / సేంద్రీయ వ్యవసాయం / వ్యవసాయ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లు క్రింద పేర్కొనబడిన ప్రాంతాలలో ఉన్నవి.

**ప్రైవేట్ పాలిటెక్నిక్‌లు**

| క్రమ సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరము | సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|
| **వ్యవసాయ పాలిటెక్నిక్‌లు (ఇంగ్లీష్ మీడియం)** | | | | | |
| 1. | డా. డి. రామానాయుడు విజ్ఞానజ్యోతి అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | తునికి | మెదక్ | 2009-10 | 60 |
| 2. | సాగర్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | చేవెళ్ళ | రంగారెడ్డి | 2011-12 | 60 |
| 3. | శివకేశవ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | నారాయణ్‌ఖేడ్ | సంగారెడ్డి | 2011-12 | 60 |
| 4. | రత్నపురి అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | తుర్కలఖానాపూర్ | సంగారెడ్డి | 2012-13 | 60 |
| 5. | మదర్‌థెరిసా అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | సత్తుపల్లి | ఖమ్మం | 2012-13 | 60 |
| 6. | బడేకోటయ్య మెమోరియల్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | చిలుకూరు, పోలేనిగూడెం | సూర్యాపేట | 2013-14 | 60 |
| 7. | శ్రీ మాధవన్ జీ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | అశ్వరావు పేట | కొత్తగూడెం | 2013-14 | 60 |
| 8. | ఏకలవ్య పాలిటెక్నిక్ (సేంద్రీయ వ్యవసాయం) **(బాలురకు మాత్రమే)** | గింగుర్తి | వికారాబాద్ | 2018-19 | 60 |
| **విత్తన సాంకేతిక పరిజ్ఞాన పాలిటెక్నిక్ (ఇంగ్లీష్ మీడియం)** | | | | | |
| 1. | డా. డి. రామానాయుడు సీడ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ | తునికి | మెదక్ | 2013-14 | 60 |

| క్రమ సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరము | సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|
| **అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లు (ఇంగ్లీష్ మీడియం)** | | | | | |
| 1. | డా. డి. రామానాయుడు పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | తునికి | మెదక్ | 2013-14 | 30 |
| 2. | రత్నపురి పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | తుర్కలఖానాపూర్ | సంగారెడ్డి | 2013-14 | 30 |
| 3. | మథర్‌థెరిసా పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | సత్తుపల్లి | ఖమ్మం | 2013-14 | 30 |

**1. మొత్తం సీట్లు**

| **కోర్సు** | **విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్‌లలో సీట్లు** | **అనుబంధక పాలిటెక్నిక్‌లలో సీట్లు** | **మొత్తం సీట్లు** |
|---|---|---|---|
| వ్యవసాయం | 200 | 420 | 620 |
| విత్తన సాంకేతిక పరిజ్ఞానం | 20 | 60 | 80 |
| సేంద్రీయ వ్యవసాయం | 0 | 60 | 60 |
| అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | 20 | 90 | 110 |
| **మొత్తం సీట్లు** | **240** | **630** | **870** |

**2. అర్హత**

**i. State Board of Technical Education, Government of Telangana నిర్వహించిన పాలిసెట్-2020 (Agricultural stream) లో ఉత్తీర్ణత.**

**ii. తెలంగాణా రాష్ట్రంలోని అభ్యర్థులు వారి 1-10 తరగతుల చదువు కాలంలో ఏదైనా నాలుగు సంవత్సరములు గ్రామీణ ప్రాంతాలలోని (నాన్ మునిసిపల్ పరిధి) పాఠశాలలో చదివిన వారు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులు. దీనికిగాను దరఖాస్తు ఫార్మ్‌ను జతపరచబడిన ఫారం-1 ప్రకారం వారు చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయునితో పూరించి ధృవపరిచి అప్‌లోడ్ చేయవలయును.**

iii. పదవ తరగతి, దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు. పదవ తరగతి కంపార్ట్‌మెంట్‌లో ఉత్తీర్ణులైన మరియు ఇంటర్మీడియెట్ తప్పిన (ఫెయిలైన) అభ్యర్థులు కూడా ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. **ఇంటర్మీడియెట్ పాసైనవారు లేదా దానికంటే పై చదువులు చదివిన వారు అర్హులు కారు.**

iv. అభ్యర్థులు పదవతరగతి లేదా తత్సమాన పరీక్ష యందు (Central Board of Secondary Education/Indian Council for Secondary Education/National Institute of Open School/Telanga Open School Society/AP Open School Society X Class examination conducted by various State Boards of Secondary Education in India with Science as one of the subjects and obtained atleast 35% marks in the qualifying examinations) కనీసం **5.0** గ్రేడు పాయింట్ ఆవరేజ్ (హిందీతో కలిపి), **యస్. సి. (SC), యస్.టి. (ST), పి. హెచ్. (PH)** అభ్యర్థులకు 4.0 గ్రేడు పాయింట్ ఆవరేజ్ (హిందీతో కలిపి) పొంది ఉండవలయును.

**3. ఎంపిక విధానము**

(ఎ) State Board of Technical Education, Government of Telangana నిర్వహించిన పాలిసెట్-2020 (Agricultural stream) లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ర్యాంకుల ఆధారంగా విద్యార్థి యొక్క ఎంపిక నిర్ణయించబడును.

(బి) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు సమానమైన ర్యాంకు వస్తే వారికి పదవ తరగతి లేక తత్సమానమైన పరీక్షలో పొందిన గ్రేడ్ పాయింట్ ఆవరేజ్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగును.

(సి) ఒకవేళ ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు సమానమైన గ్రేడ్ పాయింట్ ఆవరేజ్ వచ్చిన యెడల మొదట సైన్సులోను, తరువాత గణితం, ఇంగ్లీష్, తెలుగు, సోషల్ మరియు హిందీలో ఉండే గ్రేడ్ పాయింట్లను బట్టి ఎంపిక నిర్ణయించబడును.

(డి) అప్పటికీ సమానమైన గ్రేడ్ పాయింట్ వచ్చిన యెడల అభ్యర్థి యొక్క పుట్టిన తేదీని ప్రాతిపదికగా పరిగణించబడును.

**4. వయస్సు**

డిప్లొమా కోర్సులో చేరబోవు అభ్యర్థికి **31.12.2020** నాటికి 15-22 సంవత్సరముల మధ్య వయస్సు ఉండాలి. (**01.01.1999** నుండి 31.12.2005 వరకు జన్మించినవారై ఉండాలి)

**5. రిజర్వేషన్లు (ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారముగా అన్ని విభాగముల వారికి రిజర్వేషన్‌లను అనుసరించి ఎంపిక జరుగును)**

ఎ) వెనుకబడిన తరగతుల వారికి 29 శాతం సీట్లను ఈ క్రింది విధంగా కేటాయించడమైనది

| | | | | | |
|---|---|---|---|---|---|
| వర్గము | - | ఒ.సి. | - | 50 | శాతము |
| వర్గము | - | ఎ | - | 7 | శాతము |
| వర్గము | - | బి | - | 10 | శాతము |
| వర్గము | - | సి | - | 1 | శాతము |
| వర్గము | - | డి | - | 7 | శాతము |
| వర్గము | - | ఇ | - | 4 | శాతము |
| వర్గము | - | ఎస్.సి. | - | 15 | శాతము |
| వర్గము | - | ఎస్.టి. | - | 6 | శాతము |

బి) స్వాభావికమైన అంగవైకల్యముగల వారికి (Physically Challenged) కేటాయించబడిన సీట్లు (3 శాతం). డిప్లొమా కోర్సులలో ప్రవేశము పొందిన అభ్యర్థులు వివిధ వ్యవసాయ పనులు చేయవలసి ఉంటుంది. వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం, సేంద్రీయ వ్యవసాయం మరియు మూడు సంవత్సరముల అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులు వృత్తిపరమైనవి. ఎంపికైన అభ్యర్థులు వ్యవసాయ సంబంధమైన పనులు చేయవలసి ఉంటుంది. ఉదాహరణకు నేలను చదును చేయుట, విత్తనము వేయుట, ఎరువులు వేయుట, కలుపు తీయుట, అంతరకృషి చేయుట, వ్యవసాయ పనిముట్ల వాడకము, పురుగు మందులను పిచికారి చేయుట, పంట కోత, పొలాల గట్టుల మీద నడుస్తూ వ్యవసాయ పనులను నిర్వహించుట, power weeder నడుపుట మొదలగునవి. ఈ విభాగములో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక విధానమునకై విశ్వవిద్యాలయము నియమించిన కమిటీ రూపొందించిన నియమ నిబంధనలను అనుసరించి జరుపబడును.

సి) Defence quota/Children of Armed personnel, కేంద్ర రిజర్వు పోలీస్ దళం మొదలగు వారి పిల్లలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారముగా రిజర్వేషన్‌లు అమలు చేయబడును. వారి తల్లి-దండ్రులు తెలంగాణాలో 5 సంవత్సరములు నివాసమున్న వారికి కేటాయించబడిన సీట్లు (2 శాతం). ఈ అభ్యర్థుల ఎంపిక Sainik welfare officers, certificate verify చేసిన తరువాత, వారి సమక్షంలో ఎంపిక విధానము జరుగును.

డి) నేషనల్ కేడెట్ కార్ప్స్ (ఎన్.సి.సి.) (1 శాతం)
NCC authorities – Certificates verify చేసి priorities మరియు merit నిర్ధారించిన తరువాత ఎంపిక విధానము జరుగును.

ఇ) క్రీడలు **(రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే)** (0.5 శాతం)

**6. ప్రాంత ప్రాతిపదికన ప్రాంతాల వారిగా రిజర్వు చేయబడిన సీట్లు**

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో మరియు ప్రైవేటు పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్లలో 85 శాతం సీట్లు తెలంగాణా ప్రాంతం వారికి కేటాయించబడును. మిగతా 15 శాతం సీట్లు ప్రాంతముతో సంబంధము లేకుండా కేవలం గ్రేడ్ ప్రాతిపదికన కేటాయించబడును.

**7. ఫీజులు**

(ఎ) ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందిన వారు ఫీజు **రూ. 12,810/-** per semester చెల్లించవలెను మరియు హాస్టలు ప్రవేశము కొరకు రుసుము వేరుగ చెల్లించవలయును.

(బి) ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందిన వారు రూ. **17,810/-** ఫీజులు మరియు హాస్టలు ప్రవేశము కొరకు రుసుము వేరుగ చెల్లించవలయును.

| | | |
|---|---|---|
| (సి) అప్లికేషన్ ఫీజు : | **Rs. 1100/-** | (జనరల్) |
| | **Rs. 600/-** | (ఎస్.సి., ఎస్.టి., పి.హెచ్.) |

<u>అప్లికేషన్ ఫీజు తిరిగి వాపసు ఇవ్వబడదు (Non-Refundable).</u>

| | | |
|---|---|---|
| (డి) కాన్సిలేషన్ ఫీజు: | **Rs. 2000/-** | (జనరల్) |
| | **Rs. 1000/-** | (ఎస్.సి., ఎస్.టి., పి.హెచ్.) |

**8. పాఠ్యాంశములు మరియు భాష**

(i) చదవవలసిన కోర్సులు, సిలబసు, నిబంధనలు, విశ్వవిద్యాలయము నిర్ణయించిన విధంగా వుండును

(ii) వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం, సేంద్రీయ వ్యవసాయం మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సులు **ఇంగ్లీషు మీడియంలో** బోధించబడును.

**9. హాస్టల్ వసతి**

ఈ కోర్సులో ప్రవేశము పొందిన వారికి హాస్టల్‌లో వసతి ఉన్నంత మేరకు మాత్రమే ఇవ్వబడును. బయట ఉండదలచినట్లయితే ప్రిన్సిపాల్ లేదా వైస్ ప్రిన్సిపాల్ గారి నుండి ముందుగా అనుమతి పొందాలి.

**10. అడ్మిషన్ జరిగే సమయంలో ఒరిజినల్ ధృవీకరణ పత్రాలను దాఖలు చేయాలి.**

అడ్మిషన్‌కై ఎంపిక చేయబడిన అభ్యర్థులు అడ్మిషన్ సమయంలో ఈ క్రింది ధృవీకరణ పత్రాలను దాఖలు చేయాలి.

a. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (S.S.C.) వారు జారీ చేసిన ఉత్తీర్ణత పత్రము (SSC/Equivalent pass certificate)
b. పాలిసెట్-2020 ర్యాంక్ కార్డ్ మరియు హాల్ టికెట్
c. చదివిన స్కూలు నుండి ధృవీకరణ పత్రము (Study/Bonafide Certificate)
d. గ్రామీణ ప్రాంతంలో చదివిన ధృవీకరణ పత్రము (Non-Municipal Area study certificate) (Form-I)
e. బదిలీ సర్టిఫికెట్ (Transfer Certificate)
f. అభ్యర్థులు బి.సి., ఎస్.సి. లేక ఎస్.టి. వర్గాలకు చెందిన వారైతే కుల ధృవీకరణ పత్రము (Social status certificate)
g. స్వాభావికమైన అంగవైకల్యము (PH) కలవారైతే ఆ ధృవీకరణ పత్రము (Physically Challenged certificate)
h. CAP certificate
i. ఎన్.సి.సి.లో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రము (NCC certificate)
j. క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం **(రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే)** (Sports certificate of state /National/ International levels only)

**గమనిక:**

- వివిధ కాటగిరీలకు సంబంధించిన Rule of Reservation ను తెలంగాణా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారముగా ఎప్పటికప్పుడు అమలు చేయబడును.
- అన్ని అడ్మిషన్లు తాత్కాలికంగా పరిగణించి, తదుపరి పరిశీలన చేస్తారు. ఏ సమయంలోనైనా అభ్యర్థుల తల్లిదండ్రులు / భర్త / సంరక్షకుడు ఇచ్చిన సమాచారం సరికాదని గానీ లేక తప్పుడు సమాచారం అని లేదా నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నదని తెలిన యెడల అట్టి విద్యార్థుల అడ్మిషన్లు రద్దుచేయబడును.
- అవసరమైన ధృవీకరణ పత్రాలను జతపరచని ఎడల దరఖాస్తు ఫారాలు నిరాకరించబడును.
- ర్యాగింగ్ (తోటి విద్యార్థులను అవమానించడం, బాధించడం వగైరా) నేరము మరియు నిషేధము. దీనికి పాల్పడిన వారు శిక్షార్హు లగుదురు, శిక్షణ సంస్థ నుండి విద్యార్థిని నిషేధించడము గాని, తాత్కాలికముగా సంస్థ నుండి గాని తరగతుల నుండి గాని, నిషేధించడముగాని లేక పబ్లిక్ అపాలజీతో కూడిన జరిమానా గాని ఉండును. స్కాలర్‌షిప్, ఇతర వసతులు జారీ చేయకుండుట, ఏదైనా సంఘటనలో పాల్గొననివ్వకపోవడం, పరీక్ష ఫలితములు ఆపుచేయడం, హాస్టలు నుండి గానీ, మెస్ నుండి గానీ తాత్కాలికంగా గానీ, శాశ్వతముగా గానీ నిషేధము వంటివి కూడ ఉండును.
- ప్రకటన (నోటీస్) ఇవ్వకుండ నిబంధనలను మార్చడం కానీ, రద్దు చేయటం కానీ చేసే అధికారము విశ్వవిద్యాలయానికి రిజర్వు చేయబడినది.
- NCC/CAP/Sports/PH అభ్యర్థుల కౌన్సిలింగ్ ఆయా డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌ల సమక్షంలో జరుపబడును. సీట్ల కేటాయింపు ఆయా డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌లు నిర్దేశించిన ప్రాధాన్యతలననుసరించి జరుగును.
- విశ్వవిద్యాలయము యొక్క డిప్లొమా కోర్సులు ఇంటర్మీడియట్‌కి సమానమైన కోర్సులు కావు.
- అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకొనినంతమాత్రాన సీటు పొందినట్లుగా భావించరాదు మరియు విశ్వవిదాయలయము సీటు పొందడములో ఎటువంటి హామీ ఇవ్వబడదు.
- ఫీజు ఒకసారి చెల్లించిన తరువాత తిరిగి వాపసు ఇవ్వబడదు. ఒకవేల అభ్యర్థి తన అడ్మిషన్‌ను రద్దు చేసుకున్న యెడల cancellation ఫీజు కూడా చెల్లించవలెను.
- అభ్యర్థి కౌన్సిలింగ్‌కు తన సొంత ఖర్చులతో హాజరు కావాలి.
- తల్లి కాని, తండ్రి కాని లేక సంరక్షకుడు కాని అభ్యర్థితో కౌన్సిలింగ్‌కు హాజరు కావచ్చును.
- కౌన్సిలింగ్‌లో సీటు లభ్యమయితే వెంటనే ఫీజు మరియు ఒరిజినల్ సర్టిఫికెట్స్ సమర్పించాలి.
- డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించటంలో ఈ విశ్వవిద్యాలయం ఎలాంటి హామీ/అభయం ఇవ్వదు.
- అభ్యర్థులు అడ్మిషన్ మరియు సూచనల కొరకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ (www.pjtsau.edu.in) ను తరచుగా గమనించగలరు.
- అభ్యర్థులు కౌన్సిలింగ్ వివరాలకు 16-10-2020 విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ (ww.pjtsau.edu.in) ను చూడగలరు.
- అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేయుటకు ముందు డిప్లొమ మార్గదర్శక సూత్రాలను పూర్తిగా చదవగలరు.

ఎస్. సుధీర్ కుమార్
రిజిస్ట్రార్